# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 21.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 146 ‖ వెల (Price) రూ.6.50


షష్ఠి

గురువారం, సూర్యోదయం: 6-24, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి సాయంత్రం 5-03 వరకు. నక్షత్రం: పుష్యమి పగలు 3-35 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 1-26 నుంచి పగలు 2-50 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-09 నుంచి ఉదయం 10-54 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-38 నుంచి పగలు 3-23 వరకు. అమృతకాలం: ఉదయం 8-59 నుంచి ఉదయం 10-38 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఉక్రెయిన్‌కు యాంటీ పర్సనల్ మైన్లు




**బైడెన్ సర్కారు మరో కీలక నిర్ణయం**

**రష్యా దాడి భయాల నేపథ్యంలో కీవ్‌లోని అమెరికా ఎంబసీ మూసివేత**

› 7

## మహాయుతిదే మహాపీఠం!



**జార్ఖండ్‌లో ఎన్డీయేకి ఎడ్జ్**

**కాంగ్రెస్ కూటమికి భంగపాటే!**

**ఎగ్జిట్ పోల్స్ అంచనా**

› 7

### ● సీఎం సభలో జనమేరి?



వేములవాడలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐదుగురు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్న సభలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. సీఎం మాట్లాడుతుండగానే సభాస్థలి నుంచి ప్రజలు వెళ్లిపోవడం కనిపించింది.

## తొండలు గుడ్లు పెట్టని భూములనే సేకరిస్తున్నం: సీఎం

*75 ఏండ్లుగా కొడంగల్ నియోజకవర్గాన్ని ఎవరూ పట్టించుకోలేదు. నేను ముఖ్యమంత్రినైనంక అక్కడ అభివృద్ధి చేస్తున్న.. ఫార్మా విలేజ్ కోసం (లగచర్లలో) తొండలు కూడా గుడ్లు పెట్టని 1200 ఎకరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నం. అక్కడ పరిశ్రమలు పెడితే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. భూసేకరణలో ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. తమ భూమిని ఎవరూ ఇష్టంగా ఇవ్వరు. బాధలో ఉన్న రైతులకు నష్టపరిహారం అధికంగా ఇచ్చి ఆదుకుంటం.*

*- వేములవాడలో సీఎం రేవంత్‌రెడ్డి*

### ● ఇవి తొండలు గుడ్లుపెట్టని భూములా?



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామానికి హామ్లెట్‌గా ఉన్న ఓ తండాలో పచ్చని పంటపొలాలు. ఫార్మాసిటీ ఏర్పాటుకోసం ఈ భూములనే సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా వేములవాడలో బుధవారం నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లగచర్లలో తొండలు గుడ్లు పెట్టని భూములనే సేకరిస్తున్నామని చెప్పారు.

# కేటీఆర్‌ను జైల్లో పెడ్తం

## చంద్రమండలంలో ఫిర్యాదు చేసినా అరెస్ట్ తప్పదు

## లగచర్ల భూసేకరణ ఏమైనా ప్రపంచ సమస్యనా?

## రైతుల భూములు తీసుకుంటుంటే అడ్డుకుంటరా?

### వేములవాడ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



కరీంనగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): వేములవాడలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు-2024 సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు రాజకీయ ప్రసంగం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు కేటీఆర్, హరీశ్‌రావు అడ్డుకుంటున్నారని, అందుకు మూల్యం చెల్లించకతప్పదని పేర్కొన్నారు. కేటీఆర్ జైల్లో పెడతమని అన్నారు. వేములవాడ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రేవంత్‌రెడ్డి, రాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సభకు హాజరయ్యారు. 37 నిమిషాలపాటు కొనసాగిన సీఎం ప్రసంగం మొత్తం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై విమర్శలకే సరిపోయింది. లగచర్లలో నాలుగు గ్రామాల్లో కలిపి 1100 ఎకరాలు సేకరిస్తుంటే అదో ప్రపంచ సమస్య అయినట్టు బీఆర్‌ఎస్ చెప్తున్నదని విమర్శించారు. చంద్రమండలానికి పోయి ఫిర్యాదు చేసినా జైలు తప్పదంటూ కేటీఆర్, హరీశ్‌రావుపై తనకున్న కోపాన్ని వెళ్లగక్కారు. రంగనాయక సాగర్ గురించి ప్రస్తావిస్తూ హరీశ్‌రావుపైనా పలు విమర్శలు చేస్తూ › 12వ పేజీలో

# పట్నం టెర్రరిస్టా..

**పోలీసులపై పట్నం సతీమణి కోర్టు ధిక్కరణ పిటిషన్** › 3

# పార్కులో అరెస్టా?



***మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాదిలాగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా? సుప్రీం ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను అమలు చేయకుండా ఎలా అరెస్టు చేస్తారు? దాడికి గురైన అధికారుల గాయాలపై సమగ్రంగా వివరాలు ఎందుకు ఇవ్వలేదు?***

***- జస్టిస్ కే లక్ష్మణ్***

- వాకింగ్‌కు వెళ్లిన నరేందర్‌రెడ్డిని ఎలా అరెస్టు చేస్తారు?
- కుటుంబసభ్యులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదు?
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఎందుకు అమలుచేయలేదు?
- సన్నిహితుడికి రెండుసార్ల కన్నా ఫోన్ చేయలేదు కదా?
- దాడిలో అధికారులకు పెద్దగా గాయాలైనట్టు రిపోర్టులో లేదు
- లగచర్ల ఘటనలో బీఆర్‌ఎస్ నేత అరెస్టుపై హైకోర్టు ఆగ్రహం
- సాక్షుల వాంగ్మూలాల నివేదికలు అందజేయాలని ఆదేశం
- రిమాండ్ ఉత్తర్వుల రద్దుపై నేడు కొనసాగనున్న వాదనలు

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ నాయకుడు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అరెస్టు చేసే ముందు అనుసరించాల్సిన విధానాలను అమలు చేయలేదని తప్పుపట్టింది. కేబీఆర్ పార్కులో వాకింగ్ చేసేందుకు వెళ్లిన పట్నం నరేందర్‌రెడ్డిని అక్కడ ఎలా అరెస్టు చేస్తారని › 3వ పేజీలో



# నోటి మాటగా చెప్తే వినొద్దు!

**ముమ్ముందు ఇబ్బందుల్లో చిక్కుకోవద్దు**

**ఏ పనైనా నిబంధనల ప్రకారమే చేద్దాం**

**రహస్య భేటీలో ఐఏఎస్‌ల నిర్ణయం**

**ఇటీవలికాలంలో మూడో సమావేశం**

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): కొడంగల్‌లో కలెక్టర్‌పై దాడి, ఇతర ఘటనల నేపథ్యంలో ఐఏఎస్ అధికారుల సంఘం కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. ఇకపై ప్రభుత్వ పెద్దల మౌఖిక ఆదేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించరాదని, ఏ పనైనా నిబంధనల ప్రకారమే చేయాలని నిశ్చయించుకున్నట్టు సమాచారం. ఈ మేరకు బుధవారం కొందరు ఐఏఎస్ అధికారులు రహస్యంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించడంతోపాటు మౌఖిక ఆదేశాలతో పనిచేయాలని మంత్రుల నుంచి ఒత్తిడి పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో, ఏపీలో గత ప్రభుత్వం హయాంలో జరిగిన పలు పరిణామాలను, ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను కొందరు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో గుర్తుచేస్తూ.. భవిష్యత్‌లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే మనమే అనుభవించాల్సి ఉంటుందని తమ సహచరులను హెచ్చరించినట్టు సమాచారం. కొడంగల్‌లో దాడి నుంచి కలెక్టర్ తృటిలో బయటపడగలిగారని, ఒకవేళ ఆయనకు సీరియస్‌గా ఇంకేదైనా జరిగి ఉంటే పరిస్థితి ఏమిటని వారు ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిసింది.

### అర్ధరాత్రి అరాచకం నిజమే!

సీఎం నియోజకవర్గంలో రైతులపై ఆంక్షలు › 2

అర్ధరాత్రి కరెంటు తీసి మహిళలపై అమానుషం

నిగ్గు తేల్చిన ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ

### లగచర్లపై జోక్యం చేసుకోండి

రాష్ట్రపతికి సామాజిక కార్యకర్త శ్రీనివాస్ వినతి › 2



మహబూబాబాద్‌లో ఎస్పీ ఆఫీస్ ఎదుట బైఠాయించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## మానుకోట సభకు అనుమతి నిరాకరణ

లగచర్ల బాధితులకు గిరిజనుల సంఘీభావంపై సర్కారు కన్నెర్ర

ధర్నాకు అనుమతించని పోలీసులు.. భగ్గుమన్న బీఆర్‌ఎస్

ఎస్పీ ఆఫీస్ ఎదుట అర్ధరాత్రి దాకా ఆందోళన.. ఉద్రిక్తత

బీఆర్‌ఎస్ ధర్నా అంటే భయమెందుకు రేవంత్?: కేటీఆర్

**తాత్కాలికంగా వాయిదా**

**త్వరలో 50 వేల మందితో మహాధర్నా** › 11

**బీఆర్‌ఎస్ నేతల వెల్లడి**



మహబూబ్‌నగర్ జిల్లా మదనాపురం మండలం లక్ష్మీపురం వద్ద బుధవారం రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, పక్కనే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నేతలు

## కల్పవృక్షం కేసీఆర్.. కలుపుమొక్క రేవంత్

రేవంత్‌రెడ్డికి కేసీఆర్ భయం పట్టుకున్నది.. ఆయన కలలో కూడా కేసీఆరే వస్తడు

సీఎం నోటికొచ్చేవి ఒట్లు లేదా తిట్లు.. ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా ఇది?

ప్రతిపక్షాలపై పగ, ప్రజలకు దగా.. కాంగ్రెస్ సీనియర్లను తొక్కి సీఎం అయిండు

వరంగల్ డిక్లరేషన్ అమలు ఏమైంది?.. రైతులకు మేలు జరిగితే పదవిని త్యజిస్తా

నిప్పులు చెరిగిన హరీశ్ › 10

### మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**అప్పుల బాధ భరించలేక..**


**రంగారెడ్డి, మానుకోట జిల్లాల్లో బలవన్మరణం** › 3

### ‘బీసీ బంధు’ నిధులు వాపస్

**100 కోట్లు వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం**

**జిల్లాల అధికారులకు ఆదేశం**

**బీసీ సంఘాల ఆగ్రహం** › 3



# ఊహానగరీ.. ఏదీ నీ ఉనికి?




ఫార్మాసిటీకి సేకరించిన భూముల్లోనే రూపకల్పన

ఫార్మా భూమిలోనే స్కిల్ వర్సిటీకి శంకుస్థాపన

ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఐఐహెచ్‌టీ, జూపార్కు..

రూపులేని ఫోర్త్‌సిటీలో వీటికి భూ కేటాయింపులు

**ఫోర్త్‌సిటీ హద్దులేవి? విస్తీర్ణమెంత? సర్వే నంబర్లేవి?**

**మాస్టర్‌ప్లాన్ లేకుండానే ఫ్యూచర్ సిటీ గాలిమేడలు**

**ఫార్మా భూములు రైతులకే ఇస్తామని మ్యానిఫెస్టో**

**14 వేల ఎకరాల్లో ఫార్మాసిటీ అని హైకోర్టుకు అఫిడవిట్**

**కోర్టుకు రేవంత్ సర్కార్ చెప్పిందొకటి.. చేస్తున్నదొకటి!**

‘హైదరాబాద్ మహా నగరం మూడు నగరాలుగా ఏర్పడితే.. బేగరి కంచె కేంద్రంగా నేను నాలుగో నగరాన్ని సృష్టిస్తున్నా!’ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దానికి ఫోర్త్‌సిటీ.. ఫ్యూచర్‌సిటీ అంటూ పేర్లు పెట్టారు. ఇంతకీ ఫోర్త్‌సిటీ ఎక్కడ ఏర్పాటవుతుంది? దాని విస్తీర్ణం ఎంత? సర్వేనంబర్లు ఏవి? దాని హద్దులు ఎక్కడ? తెలంగాణ తలరాతను మారుస్తుందని చెప్తున్న ఈ ఊహానగరికి కనీసం ముసాయిదా మాస్టర్ ప్లాన్ అయినా రూపొందించారా? మరి.. 14 వేల ఎకరాల్లో ఫార్మాసిటీనే ఏర్పాటు చేస్తే.. ఆ భావి నగరానికి భూములేవీ? › 10

## ఆక్రమ కూల్చివేతలపై నష్టపరిహారం కోరవచ్చు

పిటిషనర్ల సమక్షంలో ఆ భూములను సర్వే చేయాలి

అప్పటివరకు యథాతథస్థితిని కొనసాగించాలి › 3

పటేల్‌గూడలో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు స్పష్టీకరణ



నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన కుమార్తెను ప్రభుత్వ దవాఖానలో బెడ్‌లు లేకపోవడంతో ఇంటికి మోసుకెళ్తున్న ఓ తండ్రి

# వికటించిన మధ్యాహ్న భోజనం

నారాయణపేట జిల్లా మాగనూరులో

100 మంది విద్యార్థులకు అస్వస్థత › 13

వారిలో 15మంది పరిస్థితి విషమం

### ఖాళీ కడుపుతో స్పెషల్ క్లాసులకు

పదో తరగతి విద్యార్థుల అర్ధాకలి

ప్రభుత్వ, జడ్పీ పాఠశాలల్లో ఇక్కట్లు

అల్పాహారం సమకూర్చడంలో రేవంత్ సర్కారు విఫలం › 13

బీఆర్‌ఎస్ హయాంలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్